ఎమ్మెల్యే పరామర్శ

బీఆర్ఎస్ టౌన్ సెక్రటరీని ఓదారుస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

చేర్యాల,జూన్ 27 : బీఆర్ఎస్ టౌన్ సెక్రటరీ బూరగోని తిరుపతిగౌడ్ తండ్రి ఇటీవల మృతి చెందడంతో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి గురువారం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా తిరుపతిగౌడ్ తండ్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టౌన్, మండలాధ్యక్షుడు ముస్త్యాల నాగేశ్వర్‌రావు, అనంతుల మల్లేశం, కౌన్సిలర్ మంగోలు చంటి, నాయకులు అంకుగారి శ్రీధర్‌రెడ్డి, నర్ర ఐలయ్య, శివగారి అంజయ్య, అరిగె కనకయ్య తదితరులు ఉన్నారు. ముస్త్యాలలో సోషల్ మీడియా వారియర్ కుటుంబాన్ని మండలంలోని ముస్త్యాల గ్రామానికి చెందిన మేరిండ్ల శ్రీనివాస్ ఇటీవల బ్రెయిన్‌స్ట్రోక్‌తో మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే పల్లా పరామర్శించారు. మాజీ సర్పంచ్ పెడుతల ఎల్లారెడ్డి, నాయకులు కొంగరి గిరిధర్, జగన్ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యేను సన్మానించిన నాయకులు

చేర్యాల, జూన్ 27 : అమెరికా పర్యటన ముగించుకొని చేర్యాలకు వచ్చిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని బీఆర్ఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఎంపీపీ వుల్లంపల్లి కరుణాకర్, మండలాధ్యక్షుడు అనంతుల మల్లేశం, ప్రధాన కార్యదర్శి కోతి దాను, నాయకుడు నర్ర ఉపేందర్‌రెడ్డి, తాడూరు గ్రామ శాఖ అధ్యక్షుడు ఈరు ఐలయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలి

ఎమ్మెల్యే పల్లాను కలిసిన బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పర్వతాలు యాదవ్

చేర్యాల, జూన్ 27 : కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు నిరుద్యోగులు, విద్యార్థులకు ఇచ్చిన హామీలను గద్దెనెక్కిన తర్వాత మర్చిపోయిందని విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్వీ నాయకులు విద్యార్థులను సమీకరించి పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సూచించారు. ఇటీవల అమెరికా పర్యటన ముగించుకొని నియోజకవర్గ కేంద్రానికి వచ్చిన ఎమ్మెల్యే పల్లాను బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలుయాదవ్ మర్యాద పూర్వకంగా కలిసి పూలబోకే అందజేశారు. ఈ సందర్భంగా సిద్దిపేట, చేర్యాల, గజ్వేల్, హుస్నాబాద్, దుబ్బాకలో నెలకొన్న విద్యారంగ సమస్యలను పర్వతాలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయారు. విద్యారంగంలో నెలకొన్న సమస్యలపై దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని, విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో బీఆర్ఎస్వీ ముందుండాలని ఎమ్మెల్యే అన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో పోతిరెడ్డిపల్లి నాయకుడు రాజబాబు తదితరులు ఉన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయొద్దు

అవగాహన కల్పిస్తున్న చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న

హుస్నాబాద్‌టౌన్, జూన్ 27 : బహిరంగ ప్రదేశాల్లో చెత్తను పారవేస్తే చట్టప్రకారం జరిమానా విధిస్తామని మున్సిపల్‌చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న హెచ్చరించారు. బేసిల్ ఫౌండేషన్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో తడి, పొడిచెత్తపై పట్టణంలోని 15వ వార్డులో గురువారం అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్ పర్సన్ అయిలేని అనిత, కమిషనర్ టి. మల్లికార్జున్ గౌడ్, కౌన్సిలర్ బొజ్జ హరీశ్, కో-అప్షన్ సభ్యులు శంకర్‌రెడ్డి, అయూబ్, శానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం, ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ రవి కుమార్, వార్డు అధికారి సాంబ రాజు, బేసిల్‌ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఉదయ్, సూపర్ వైజర్ నవీన్, వార్డు ఆర్పీ సరితతో పాటు మున్సిపల్ సిబ్బంది ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

పౌరుల హక్కుల దినోత్సవాన్ని నిర్వహించాలి

తెలంగాణ మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీనివాస్

సిద్దిపేట టౌన్,జూన్ 27 : జిల్లాలో ప్రతి నెల 30న పౌరు హక్కుల దినోత్సవాన్ని ప్రభుత్వం నిర్వహించాలి తెలంగాణ మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు కొదాది శ్రీనివాస్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రం సిద్దిపేటలో గురువారం ఆయన మట్లాడుతూ తహసీల్దార్ ఆధ్వర్యంలో ఏదో ఒక గ్రామం లో పౌరుహక్కుల దినోత్సవాన్ని నిర్వహించాలి.. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పోలీ సు, ఎంపీడీవోలు మండలాల పరిధిలోని అన్ని శాఖల అధికారులు, ప్రజలు,డ్రాకా మహిళా సంఘులు, కుల సంఘులు, ప్రజా ప్రతినిధులు పాల్గొనాల్సి ఉంటుందన్నారు. పౌరహక్కులను దినోత్సవాన్ని నిర్వహించని అధికారులపై జిల్లా కలెక్టర్ చట్టపరమైన చర్యలను తీసుకోవాలి కోరారు.

కమనీయం శివపార్వతుల కల్యాణం



శివపార్వతుల కల్యాణం జరుపుతున్న వేద పండితులు

సిద్దిపేట టౌన్,జూన్ 27 : పట్టణంలోని పారుపల్లి వీధిలోని శివాలయ 34వ వార్షికోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గురువారం ఆలయ నిర్వహక ధర్మకర్త ఉమాపతి రామేశ్వర శర్మ నేతృత్వంలో గురువారం వేద పండితులు శివపార్వతల కల్యాణ మహోత్సవాన్ని కమనీయంగా నిర్వహించారు. స్వామి వారి కల్యాణాన్ని భక్తులు తీలకించి పున్నీతులైయ్యారు.

అతిథి అధ్యాపకులకు దరఖాస్తుల ఆహ్వానం

హుస్నాబాద్, జూన్ 27: హుస్నాబాద్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గెస్ట్ ఫ్యాకల్టీ(అతిథి అధ్యాపకులు) నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయగిరి భిక్షపతి ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో హిస్టరీ, మ్యాథమెటిక్స్, కంప్యూటర్స్ సబ్జెక్టులు బోధించేందుకు గెస్ట్ ఫ్యాకల్టీని నియమిస్తున్నట్లు చెప్పారు. ఆసక్తిగల అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతోపాటు జిరాక్స్ ప్రతులతో హుస్నాబాద్ డిగ్రీ కళాశాలలో జూలై 1వ తేదీ సోమవారం సాయంత్రం 4గంటల లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

సిద్దిపేటలో..

సిద్దిపేట టౌన్,జూన్ 27 : సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జూలై 2 వరకు దరఖాస్తులను స్వీకరించి 3న కళాశాలలో ఇంటర్వ్యూలను నిర్వహిస్తామన్నారు.

వంట మనషుల పోస్టులకు ఆహ్వానం

మిరుదొడ్డి జూన్ 27 : మండల కేంద్రమైన మిరుదొడ్డి టౌన్‌లోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో మోడల్ స్కూల్ హాస్టల్‌లో వంట చేయడానికి సహాయక మనుషుల పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల ప్రత్యుక అధికారి స్వర్ణలత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 28న నుంచి జూలై 2 వరకు ఏడో తరగతి పాసైన మహిళలు దరఖాస్తులు చేసుకోవాలని ఆమె కోరారు

పలువురికి ఎమ్మెల్యే హరీశ్ రావు పరామర్శ

సిద్దిపేట, జూన్ 27 : పలువురి కుటుంబాలను ఎమ్మెల్యే హరీశ్ రావు గురువారం పరామర్శించారు. సిద్దిపేట పట్టణం ఒకటో వార్డు లింగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన విద్యుత్ ఉద్యోగి కృష్ణారెడ్డి భార్య అనారోగ్యంతో మృతిచెందగా, కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఇటీవల చికిత్స పొందిన చిన్నకోడూరు ఎంపీపీ కూర మాణిక్య రెడ్డిని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు.

ఉద్యోగ విరమణలో..

సిద్దిపేట, జూన్ 27: సిద్దిపేట పట్టణానికి చెందిన ఉపాధ్యాయుడు రాజలింగారెడ్డి ఉద్యోగ విరమణ కార్యక్రమంలో ఎమ్మెల్యే హరీశ్ రావు పాల్గొని రాజలింగారెడ్డి దంపతులను సన్మానించారు. ఎంఈవో యాదవ రెడ్డి, టీపీటీఎఫ్ సంఘం నేత తిరుపతిరెడ్డి తదితరులు ఉన్నారు.

రాజలింగారెడ్డి దంపతులకు సన్మానిస్తున్న ఎమ్మెల్యే హరీశ్ రావు

ఎంపీపీకి సన్మానం

కొమురవెల్లి ఎంపీపీ తలారి కీర్తనాకిషన్ దంపతులను సన్మానిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు, తదితరులు

కొమురవెల్లి, జూన్ 27 : సిద్దిపేట పట్టణంలోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో జూలై 4వ తేదీతో జడ్పీటీసీ, ఎంపీపీల పదవీకాలం ముగియనుండటంతో గురువారం జిల్లా పరిషత్ సాధారణ సమావేశం నిర్వహించా రు. అనంతరం కొమురవెల్లి ఎంపీపీ తలారి కీర్తనాకిషన్ దంపతులను జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు, జడ్పీ చైర్‌పర్సన్ వేలేటి రోజాశర్మ, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డితో కలిసి సన్మానించారు. ఎమ్మెల్సీ యాదవరెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఎంపీపీ కీర్తి, జడ్పీటీసీ శ్యామలకు వీడ్కోలు

కోహెడ, జూన్ 27 : కోహెడ మండల పరిషత్ అధ్యక్షురాలు కొక్కుల కీర్తి జడ్పీటీసీ నాగరాజు శ్యామలల పదవీకాలం ముగియడంతో గురువారం సిద్దిపేట జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు పదవీ వీడ్కోలు పలికారు. వారిని సన్మానించారు. ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పల్లా రాజేశ్వర్‌రావు, కలెక్టర్ ముని చౌదరి, జడ్పీ చైర్మన్ రాజిరెడ్డి పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

దుద్దెడలో మృతుడి కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

కొండపాక (కుకునూరుపల్లి), జూన్ 27 : కొండపాక మండలంలోని విశ్వనాథ్‌పల్లికి చెందిన గొడుగు చంద్రం క్యాన్సర్‌తో మృతి చెందాడు. కొండపాక మండలంలోని దుద్దెడలో కొంక ప్రభాకర్ మృతిచెందాడు. బాధిత కుటుంబాలను గురువారం ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పరామర్శించి తమ సానుభూతిని తెలిపారు. ఎంపీపీ పుల్లంపల్లి కరుణాకర్, మండలాధ్యక్షుడు అనంతుల మల్లేశం, ప్రధాన కార్యదర్శి కోతి దాను, నాయకుడు నర్ర ఉపేందర్‌రెడ్డి, తాడూరు గ్రామ శాఖ అధ్యక్షుడు ఈరు ఐలయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

దోమల మందును పిచికారీ చేయిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

గజ్వేల్, జూన్ 27: పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ ఎన్ని రాజమౌళి అన్నారు. గురువారం పట్టణంలోని 18వార్డులో డ్రైజేను నిర్వహించిన సందర్భంగా ఆయన ఆయన మాట్లాడుతూ దోమలతో వచ్చే వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని వ్యాధులు ప్రభలకుండా ఉంటేలా దోమల మందును పిచికారీ చేయించారు. చేతులను శుభ్రంగా కడుక్కొని ఆహార పదార్థాలను తీసుకోవాలన్నారు. ఇంటిని ఎంత శుభ్రంగా ఉంచుకుంటామో ఇంటి పరిసరాలను అలాగే శుభ్రంగా ఉంచుకొవాలన్నారు. అధికారులు శ్రీనివాస్, వాసుదేవ్, నాగరాజు, రమేశ్, సంతోష్, స్వప్న ఉన్నారు.

వన మహోత్సవానికి మొక్కలు సిద్ధం చేయాలి

మద్దూరు(ధూళిమిట్ట), జూన్ 27: ప్రభుత్వం త్వరలో చేపట్టనున్న వన మహోత్సవ కార్యక్రమానికి హరిత నర్సరీల్లో మొక్కలు సిద్ధంగా ఉంచాలని ఎంపీడీవో రామ్మోహన్ అన్నారు. గురువారం మద్దూరు మండలంలోని మర్మాముల, సలాఖపూర్ గ్రామాలను ఎంపీడీవో సందర్శించి గ్రామాల్లో సాగుతున్న మిషన్ భగీరథ సర్వేను పరిశీలించారు. గ్రామాల్లోని ఉపాధిహామీ జాబ్‌కార్డులను వెంటవెంటనే అప్‌డేట్ చేయాలని, 7 రకాల రిజిస్టర్లను నిర్వహించాలన్నారు. ధర్మారం గ్రామంలో సాగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను ఎంపీడీవో పరిశీలించి త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు కిరణ్, రేణుక, అశోక్, ఫీల్డ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

రైతుల అభ్యున్నతే సొసైటీ లక్ష్యం

సమావేశంలో మాట్లాడుతున్న పీఏసీఎస్ చైర్మన్ తిరుపతిరెడ్డి

మద్దూరు(ధూళిమిట్ట), జూన్ 27 : రైతుల అభ్యున్నతే లక్ష్యంగా రేబర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పనిచేస్తుందని చైర్మన్ నాగిళ్ల తిరుపతిరెడ్డి అన్నారు. గురువారం రేబర్తి సొసైటీ గోడౌన్‌లో కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ వర్షకాలంలో రైతులకు సరిపడా ఎరువులను అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్న ట్లు తెలిపారు. గతంలో రూ. 300లుగా ఉన్న సభ్యత్వ వాటాధనాన్ని రూ. వెయ్యిగా పెంచినట్లు తెలిపారు. సమావేశంలో వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి, సీఈవో బోయిని శ్రీధర్, సొసై టీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

సమాచారం లేకుండా బ్లాస్టింగ్

కొండపాక(కుకునూరుపల్లి), జూన్ 27 : ఎలాంటి సమాచారం లేకుండా భారీ బ్లాస్టింగ్ చేయడంతో కరెంట్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ ధ్వంసమైన ఘటన కొండపాక మండల పరిధిలోని అంకిరెడ్డిపల్లి శివారులో జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాలు.. హైదరాబాద్ సుజల స్రవంతి వాటర్ సప్లై కాల్వకు ఆనుకొని అదనపు కాల్వ నిర్మాణం కోసం మెగా కంపెనీ గ్రామ శివారులో రైతులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా భారీ బ్లాస్టింగ్ నిర్వహించడంతో వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన రైతులు ఒక్కసారిగా ఉలిక్కిపడి భయభ్రాంతులకు గురయ్యారు. బ్లాస్టింగ్ దాటికి ట్రాన్స్‌ఫార్మర్‌తో పాటు విద్యుత్ స్తంభాలు, తీగలు ధ్వంసమయ్యాయి. పలువురి రైతుల వ్యవసాయ మోటర్లు సైతం కాలిపోయాయి. దీంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది.

విధి నిర్వహణలో అలసత్వాన్ని వీడాలి

మాట్లాడుతున్న సీపీ అనురాధ

సిద్దిపేట కలెక్టరేట్, జూన్27 : పోలీస్ అధికారులు సిబ్బంది మహిళల రక్షణకు పెద్దపీట వేయాలని, విధి నిర్వహణలో అలసత్వం వహించవద్దని గురువారం కమిషనర్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో సీపీ మాట్లాడుతూ అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులో గ్రేవ్, నాను గ్రేవ్ కేసుల వివరాలను ఏసీపీ, సీఐ, ఎస్ఐలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న దొంగతనాల కేసులను టెక్నాలజీతో కోణాల్లో పరిశోధన చేసి ఛేదించాలన్నారు. సమావేశంలో అడిషనల్ డీసీపీ మల్లారెడ్డి, ఏసీపీలు మధు, పురుషోత్తంరెడ్డి, సతీశ్, శ్రీనివాస్, రవీందర్, సుమన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆ.. దవాఖానకు 'అటెండరే' దిక్కు..!

బైరాన్‌పల్లి పశువుల దవాఖానకు డాక్టర్ కరువు

బైరాన్‌పల్లిలోని ప్రాథమిక పశువైద్య కేంద్రం

మద్దూరు(ధూళిమిట్ట), జూన్27 : ధూళిమిట్ట మండలంలోని బైరాన్‌పల్లి పశువుల దవాఖానకు ప్రస్తుతం అటెండర్ వినయ్ మాత్రమే దిక్కయ్యాడు. రెండేండ్లుగా పశువైద్యులు డాక్టర్ శ్వేత విధులకు హాజరుకాకపోవడంతో పశువులకు వైద్యం అందడం లేదు. వీఏగా పనిచేస్తున్న రాజశేఖర్ నెల రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ సెలవుపై వెళ్లాడు. అటెండర్ సైతం సెలవుపై వెళ్లితే దవాఖాన మూసివేయాల్సిన దుస్థితి ఏర్పడింది. ఈ దవాఖాన పరిధిలో సుమారు 5వేల పశువులు, 12వేల జీవాలు ఉన్నాయి. ప్రస్తుతం డాక్టర్ లేకపోవడంతో పశువులు, జీవాలకు వైద్యం చేయించలేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. పశువుల దవఖానలో పశువైద్యాధికారిగా విధులు నిర్వర్తించిన డాక్టర్ శ్వేత డిప్యుటేషన్‌పై జగదేవ్‌పూర్ మండలానికి వెళ్లింది. ఆమె స్థానంలో మద్దూరు పశువైద్యాధికారి డాక్టర్ హరికిషన్‌నుకు ఇన్‌చార్జి బాధ్యతలను అప్పజెప్పారు. డాక్టర్ శ్వేత మాత్రం బైరాన్‌పల్లి పశువుల దవాఖాన వైద్యాధికారిగానే నెలనెల వేతనాన్ని అందుకుంటుండం గమనార్హం. అయితే రెగ్యులర్ డాక్టర్ లేకపోవడంతో పశువులు, జీవాలకు సకాలంలో వైద్యం అందడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రెండేండ్లుగా వైద్యుడు లేకపోయినప్పటికీ ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడంపై మండల ప్రజలు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి డాక్టర్ శ్వేతను బైరాన్‌పల్లికి తిరిగి రప్పించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంపై జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి జగత్‌కుమార్‌రెడ్డిని వివరణ కోరేందుకు 'నమస్తే తెలంగాణ' ఫోన్‌లో ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.

జేసీబీ ఎక్కి పశ్చిమ బెంగాల్ కూలీ మృతి

చేర్యాల, జూన్ 27 : మండలంలోని దొమ్మా ట చెరువు కట్ట పై పడుకొని ఉన్న అంతరాష్ట్ర కూలీపై జేసీబీ ఎక్కడంతో అక్కడిక్కడే మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. మండలంలోని అర్జునపట్ల గ్రామ సమీపంలోని కంపెనీలో విధులు నిర్వహించే వర్కర్లకు వంట చేసి పెట్టె పశ్చిమబెంగాల్‌కు చెందిన గోపాల్‌సర్దార్ (50) కూలీగా పని చేస్తున్నాడు. గురువారం వేకువజామునే వంట తదితర పనులు పూర్తి చేసుకున్న గోపాల్ సర్దార్ కంపెనీ సమీపంలోని చెరువు కట్టపై కవర్ కప్పుకుని నిద్రిస్తున్న క్రమంలో అటువైపుగా వెళ్లిన జేసీబీ డ్రైవర్ వ్యక్తి కవర్ కప్పుకుని నిద్రిస్తున్న విషయాన్ని గమనించకుండా జేసీబీని ముందుకుతీసుకుపోవడంతో జేసీబీ ఎక్కి గోపాల్‌సర్దార్ మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడున్నారు. బాధితుడి తరుపు వ్యక్తుల ఫిర్యాదు మేరకు ఎస్సై దామోదర్ కేసు నమోదు చేసుకుని విచారణ జరుపుతున్నారు.

ఇంట్లోకి డ్రైనేజీ నీరు

ఓ ఇంట్లోకి చేరిన డ్రైనేజీ నీరు

బెజ్జంకి, జూన్ 27 : మండల కేంద్రంలోని ఓ ఇంట్లోకి డ్రైనేజీ నీరు చేరడంతో ఇంటి యజమానులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి మిడిదొడ్డి శంకర్ ఇంటి వరకు మురుగు కాలువ నిర్మించారు. రోడ్డుకు అవతలివైపు పక్క డ్రైనేజీ లేకపోవడంతో రైతుల వ్యవసాయ పొలాల నుంచి మురుగు వెళ్తుంది. కానీ, కొంత మంది వారి భూముల్లో మట్టిపాయ్యడంతో డ్రైనేజీ నీటికి అడ్డుగా మారి నిల్వ అయ్యింది. ఎంపీడీవో లక్ష్మప్ప ఇతర అధికారులు జేసీబీ సాయంతో మట్టి తొలిగించి కాల్వ ఏర్పాటు చేశారు. కానీ, రైతులు మళ్లీ ఆ కాల్వను మట్టి పూడ్చడంతో నీరు నిల్వయి సమీపంలో వెగ్గలం రాము, జయప్రకాశ్ ఇంట్లోని సెల్లార్‌లోకి మురుగు భారీగా చేరడంతో వస్తువులు తడిసి ముద్దయ్యాయి. తాగు నీరు కలుషతం కావడంతో యజమానులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పం దించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

సెంట్రల్ యూనివర్సిటీ వీసీ దిష్టిబొమ్మ దహనం

సెంట్రల్ యూనివర్సిటీ విసి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న విద్యార్థి నాయకులు

సిద్దిపేట, జూన్ 27 : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో నెలకొన్న సమస్యలు ప్రశ్నించినందుకు ఎస్ఎఫ్ఐ నాయకులపై, యూనిట్ కార్యదర్శిపై సస్పెన్షన్ చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సిద్దిపేటలోని అంబేద్కర్ చౌరస్తాలో సెంట్రల్ యూనివర్సిటీ వీసీ బీజే రావు దిష్టిబొమ్మను దహనం చేశారు. జిల్లా ఉపాధ్యక్షుడు సంజీవ్, భరత్, అభి, హజీమ్, నవదీప్ తదితరులు పాల్గొన్నారు.

హుస్నాబాద్‌లో పోలీసు జాగిలాలతో తనిఖీలు

హుస్నాబాద్, జూన్ 27 : గంజాయి, డ్రగ్స్ తదితర మత్తు పదార్థాల వినియోగాన్ని గుర్తించేందుకు నార్కోటిక్ డాగ్స్ (పోలీసు జాగిలాలు)తో హుస్నాబాద్ పోలీసులు గురువారం పట్టణ శివారు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. జాగిలాల ద్వారా మత్తు పదార్థాల బ్లాక్ స్పాట్స్ గుర్తించామని, హుస్నాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మరిన్ని తనిఖీలు నిర్వహించి ఏయే ప్రాంతాల్లో మత్తు పదార్థాల వినియోగం జరుగుతుందో గుర్తిస్తామని ఎస్సై మహేశ్ తెలిపారు. మత్తు పదార్థాల వాడకం, విక్రయాలు జరిగితే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

రికార్డులు స్వాధీనం

చేర్యాల, జూన్ 27 : మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీకి సంబంధించిన రికార్డులను గురువారం సిద్దిపేట డీఎల్‌పీవో మల్లికార్జున్‌రెడ్డి చేర్యాల ఇన్‌చార్జి ఎంపీడీవో మహబూబ్ అలీతో కలిసి పరిశీలించారు. 2016 సంవత్సరానికి సంబంధించిన పంచాయతీ నిధులు, ఇంటి పన్నులు, నల్లా పన్నులకు సంబంధించి రూ.2,43,103 పక్కదారి పట్టినట్లుగా అదే గ్రామానికి చెందిన కత్తుల భాస్కర్‌రెడ్డి ఫిర్యాదు చేశారు. దీంతో డీఎల్‌పీవో, ఇన్‌చార్జి ఎంపీడీవో పంచాయతీ కార్యాలయంలో రికార్డులు పరిశీలించడంతో పాటు కొన్ని రికార్డులను స్వాధీనం చేసుకున్నారు.

ఓవైసీపై చర్యలు తీసుకోవాలి

సిద్దిపేట కలెక్టరేట్, జూన్ 27 : పార్లమెంట్‌లో అసదుద్దీన్ ఓవైసీ తన ప్రమాణ స్వీకారం సందర్భంగా జై పాలస్తీనా అని నినాదం చేసి మన దేశ సమగ్రతను, ఐక్యతను, విదేశీ సంబంధాలను దెబ్బతీసేలా మాట్లాడినందుకు నిరసనగా ఆయనపై చర్యలు తీసుకోవాలని సిద్దిపేట సీపీకి హిందూవాహిని వినతిపత్రం అందజేసింది. వినతి పత్రం ఇచ్చిన వారిలో హిందూవాహిని జిల్లా అధ్యక్షుడు సత్యం, రాష్ట్ర సంపర్క సహ ప్రముఖ్ భూమిరెడ్డి, రాష్ట్రబోధన సహప్రముఖ్ బాల్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్, జిల్లా విధి ప్రముఖ్ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌ను కలిసిన రమేశ్

కేసీఆర్‌ను కలిసిన యువజన నాయకుడు

చేర్యాల, జూన్ 27 : సీఎం కేసీఆర్‌ను గురువారం ఎర్రవెల్లి వ్యవసాయక్షేత్రంలో మండలంలోని చుంచనకోట గ్రామానికి చెందిన యువజన నాయకుడు ఆలేటి రమేశ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేసీఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా చేర్యాల మండలంలో నెలకొన్న సమస్యలను కేసీఆర్ దృష్టికి రమేశ్ తీసుకుపోయారు.

బాధితుడికి ఎల్ వోసీ అందజేత

హైదరాబాద్‌లో బాధిత కుటుంబానికి ఎల్ వోసీ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

మిరుదొడ్డి, జూన్ 27 : మిరుదొడ్డి మండలంలోని లక్ష్మీనగర్ గ్రామానికి చెందిన పుట్ట చందు అనే వ్యక్తి కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతూ హైదరాబాద్‌లోని దవాఖానల్లో చికిత్స పొందుతున్నాడు. చికిత్స నిమిత్తం బాధితుడి కుటుంబానికి లక్ష ఎల్‌వోసీ చెక్కును గురువారం దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి హైదరాబాద్‌లో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ నంట బాపురెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గుండం రాజమహేందర్ రెడ్డి, రాజు, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

భూ నిర్వాసితులకు రుణమాఫీ వర్తింపజేయాలి

గజ్వేల్, జూన్ 27 : కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మల్లన్నసాగర్, కొండపోచమ్